కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన చర్లపల్లి కాలనీల సమాఖ్య నూతన కార్యవర్గం సభ్యులు

చర్లపల్లి, నవంబర్ 26: నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి కాలనీల సమాఖ్య నూతన కార్యవర్గం అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణ నేపథ్యంలో మహాలక్ష్మీనగర్‌లో ఇండ్లను తొలగించకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ అధ్యక్షుడు పద్మారెడ్డి, నాయకులు మహేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సత్తిరెడ్డి, కృష్ణ, శ్రీనివాస్‌నాయక్, బుచ్చిరెడ్డి, చక్రపాణిగౌడ్, వినోద్, నర్సింహారెడ్డి, రవి, బీవీ.నర్సింహారెడ్డి, రామచంద్రారెడ్డి, అశోక్, దామోదర్‌రెడ్డి, శివలింగం పాల్గొన్నారు.

మేడ్చల్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న అసమ్మతి

- మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ ప్రమాణ స్వీకారానికి నేతలు దూరం
- ప్రొటోకాల్ పాటించ లేదని డీసీసీ అధ్యక్షుడి గైర్హాజరు
- ముందస్తు సమాచారం లేదని నేతలు డుమ్మా
- జాతీయ రహదారిపై చిరిగిన ఫ్లెక్సీ

మేడ్చల్, నవంబరు 26: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌లో అసమ్మతి భగ్గుమంది. ఎంతో కాలంగా నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి జ్వాలలు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా బహిర్గతమయ్యాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ప్రమాణా స్వీకార కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. ప్రొటోకాల్ పాటించలేదని కొంత మంది, ముందస్తు సమాచారం లేదని మరికొంత మంది దూరంగా ఉన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవీ ప్రమాణ స్వీకారానికి ఏర్పా ట్లు చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ నేతల తీరు కాంగ్రెస్‌లో ఉన్న అసంతృప్తి జ్వాలలను ఎగదోశాయి.

ప్రొటోకాల్ లొల్లి

మార్కెట్ కమిటీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఓ నేత వర్గం అనచరులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల్లో పీసీసీ అధ్యక్షుడి ఫొటోతో పాటు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ఫొటో ను విస్మరించారు. దీనిపై డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డిహరివర్దన్ రెడ్డితో పాటు పలువురు నేతలు మండిపడ్డారు.హరివర్దన్ రెడ్డి ఫ్లెక్సీల ఏర్పాటుపై బహిరంగంగా ప్రొటోకాల్ పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఫ్లెక్సీల ఏర్పాటు గురించి చెపుతూ ప్రధానంగా మేడ్చల్ నియోజకవర్గాన్ని ప్రస్తావించారు. మూడు రోజులుగా ప్రమాణస్వీకార ఏర్పాటు ఫ్లెక్సీలను చూస్తే ప్రొటోకాల్ ఉల్లంఘన కన్పిస్తుందన్నారు. కొందరు నేతలు స్వార్థ పూరితంగా కుటుంబాల పేరుతో బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందు లో ముఖ్య నేతలను విస్మరించారన్నారు.అభిమానం ఉంటే ఇంట్లో పెట్టుకోవాలి అంతేగానీ రోడ్లపై ఏర్పాటు చేసే ఫ్లెక్సీలో కచ్చితంగా ప్రొటోకాల్ పాటించాల్సిందేనని అన్నారు. ఎంతటి పెద్ద నాయకుడైనా క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా డీసీసీ అధ్యక్షుడితో పాటు పలువురు ప్రొటోకాల్‌పై విమర్శలు గుప్పించడంతో ఫ్లెక్సీల ఏర్పాటుపై దిద్దుబాటు చర్యలకు దిగారు. ఫ్లెక్సీలో మంగళవారం ఉదయం వరకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఫొటోను అతికించారు.

అసంతృప్తితో చింపేసిన ఫ్లెక్సీ

నేతలు దూరం

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చాలా మంది నేతలు దూరంగా ఉన్నారు. డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డితో పాటు వివిధ మండలాల ముఖ్య నేతలు ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. మున్సిపాలిటీ చైర్మన్లు, కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చి,ఆది నుంచి పార్టీలో ఉన్న నేతలను మాత్రం విస్మరించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉంటే మేడ్చల్‌లో 44వ జాతీయ రహదారితో పాటు పలు చోట్ల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రొటోకాల్ పాటించలేదని కొంత మంది చించి వేశారు. ఇది కాంగ్రెస్‌లో ఉన్న తీవ్ర అసంతృప్తి తారాస్థాయికి చేరిందనడానికి నిదర్శనమని పలువురు రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, సురభీవాణిదేవీలకు సమాచారం ఇవ్వలేదని తెలిసింది.

బీఆర్ఎస్ నేతల అరెస్ట్

పోలీస్‌స్టేషన్‌లో భాస్కర్ యాదవ్, నవీన్ రెడ్డి

మేడ్చల్, నవంబరు 26 : మేడ్చల్ వ్యవసాయ మార్కెట్, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు హాజరయ్యే ఈ కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేస్తారన్న కారణంతో జిల్లా గ్రంథాలయ సంస్థ, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డిని అరెస్ట్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం 9 గంటల సమయంలో ఇంటి వద్దకు వెళ్లి, ఆ ఇద్దరు నేతలను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమానికి మంత్రులు రావడం లేదన్న సమాచారం తెలియడం, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వారిని ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించడంతో గంటల తర్వాత వారిని విడిచి పెట్టారు.

భారత రాజ్యాంగం ఎంతో ప్రవిత్రమైనది

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్, నవంబర్ 26(నమస్తే తెలంగాణ): భారతదేశ రాజ్యాంగం ఎంతో ప్రవిత్రమైనదని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం భారతదేశ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ అం బేద్కర్ కృషి కారణంగానే భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. అనంతరం, రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకుంటామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ అవసరం



శ్రీ పూర్ణాహుతిలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆలయ ధర్మకర్త రాములుగౌడ్ దంపతులు.

శామీర్‌పేట, నవంబర్ 26: సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ అవసరమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. అలియాబాద్‌లోని శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం పూర్ణాహుతితో ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య హంపీ పీఠాధిపతి స్వరూపానందస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం పూర్ణాహుతి, కుంభాభిషేకం, కల్యాణోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో మల్లారెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హంపీ పీఠాధిపతి స్వరూపానందస్వామి, ఆలయ ధర్మకర్త రాములుగౌడ్, జగదీశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశం, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి(బీఎన్ ఆర్), మాజీ సర్పంచ్‌లు కుమార్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, యూసఫ్‌బాబా, మాజీ డైరెక్టర్లు హనుమాన్‌దాస్‌గౌడ్, మాధవి, నాయకులు జనార్దన్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నవీన్, మురళిచారి, వెంకట్‌రెడ్డి, వేద పండితులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.